# TELUGU TELANGANA (189)
## Class - XII Session 2023-24
## BLUE PRINT

| Lesson Name | Marks allocation | Type of the Question | Total no. of Questions | No. of Questions to be attempted | Total Marks |
|---|---|---|---|---|---|
| **UNSEEN PASSAGE** | | **PART-A** | | | |
| 1. Comprehension - unseen passage<br>Total two passages will be given –one passage to be answered | 1x5=5 | MCQ | 10 | 05 | 05 |
| 2. Known Passage<br>AND<br>Poem from Text Book | A) Seen Poem 1x5=5<br>B) Seen Prose 1x5=5 | MCQ | 10 | 10 | 10 |
| **GRAMMAR** | | **PART-B** | | | |
| 3. A.Alankaralu (5)<br>* Upama<br>* Athishayokti<br>* Krama<br>* Slesha<br>* Arthantaranyasa | 5x1=5 | MCQs | 07 | 05 | 05 |
| 3.B. Chandassu (5)<br>* Mattebhamu<br>* Shardhulamu<br>* Seesamu<br>* Tetageeti<br>* Aataveladi | 5x1=5 | MCQs | 07 | 05 | 05 |
| **4. MAIN COURSE**<br>**A. Poetry** | | **PART-C** | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. Sri Krishna Rayabaram | 1X6=6 | Prati padarthamu | 09 | 05 | 14 |
| 2. Bhageeratha Prayatnam | 1x5=5 | Long question | | | |
| 3. Kokila O Kokila | 3x1=3 | VSQ | | | |
| **B. Prose** | | | | | |
| 1. Mitralabhamu | 2x5=10 | Long question | 08 | 05 | 13 |
| 2. Telangana Sahithi Vikasamu | | | | | |
| 3. Srujana Seelata | 3x1=3 | Very Short Questions | | | |
| **C. Non – Detail Text (YATRA RACHANA)** | | | | | |
| 1. Naa Prathama Videsha Yatra | 1x6=6 | Long question | 02 | 01 | 06 |
| **5.SAHITHYA CHARITHRA (History of Literature) PART-D** | | | | | |
| 1. Peddana | 2x5=10 | Long questions | 04 | 02 | 10 |
| 2. Dhurjati | | | | | |
| 3. Sri Sri | | | | | |
| 4. Dasharathi | | | | | |
| **6. CREATIVEWRITING PART-E** | | | | | |
| 1. Conversation Skills (Dialogue writing) | 1x6=6 | Long Question | 02 | 01 | 06 |
| 2. Translation | 1x6=6 | Long Question | 01 | 01 | 06 |
| TOTAL | ---- | ---- | 60 | 40 | 80 |

| Internal Assessment (Practical/Projects): | | |
|---|---|---|
| S.No. | Type of the Assessment | Marks |
| 1. | Subject enrichment activity – Composition etc. | 5 |
| 2. | Project work / Paper Presentation – about a Poet / Writer | 5 |
| 3. | Pick & speak / Debate / Elocution | 5 |
| 4. | Written Assignments - Book review / Listen & write | 5 |
| | Total | 20 |

**Text Book :-** {SHUBHODAYAM AND SAHITHYA CHARITRA}

**TELUGU TELANAGANA (189)**
**Class - XII    Session 2023-24**
**SAMPLE QUESTION PAPER**

**TIME:3 Hours** **MAX. MARKS - 80**

**General instructions (సాధారణ సూచనలు) :-**

1. **This question paper consists of five sections with 60 questions, out of which 40 questions to be answered. The maximum marks are 80 and the time allotted is 3 hours.** ఈ ప్రశ్న పత్రం నందు 5 భాగములు కలవు. మొత్తం 60 ప్రశ్నలు ఉంటాయి. 40 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. మొత్తం 80 మార్కులు. మూడు గంటల సమయం.
2. **Section A consists two unseen passages. Choose any one of them and answer the MCQs. Also there are one seen poem and one seen passage. Read both and answer the MCQs.** మొదటి భాగము (PART-A) నందు ముందుగా రెండు అపరిచిత గద్యములు ఉంటాయి.అందులో నుండి ఒకదానిని ఎంచుకొని సమాధానములు రాయాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలు. ఈ భాగములోనే రెండవ అంశముగా ఒక పరిచిత పద్యము, ఒక పరిచిత పద్యము ఇవ్వ బడుతుంది. రెండింటికి సమాధానములు రాయాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలు.
3. **Section B consists of grammar questions (MCQ type). Answer them according to the instructions given.** రెండవ భాగము (PART-B) నందు వ్యాకరణ (అలంకార, ఛందస్సు) ప్ర శ్నలు ఉంటాయి. బహుళైచ్ఛిక ప్రశ్నలు.
4. **Section C consists of long answer and short answer type questions from Poetry, Prose and Supplementary of Main Course Book.** మూడవ భాగము (PART-C) ప్రధాన వాచకానికి సంబంధించినది. ఇందులో పద్య, గద్య, ఉపవాచకము అను మూడు విభాగాల ప్రశ్నలు ఉంటాయి. ఇవి వ్యాస రూప , ఏకవాక్య రూప ప్రశ్నలుగా ఉంటాయి.
5. **Section D consists of long answer questions from literature.** నాలుగవ భాగము (PART-D) నందు సాహిత్య చరిత్రకు సంబంధించిన వ్యాస ప్రశ్నలు ఉంటాయి.
6. **Section E consists of creative writing skills which include questions on dialogue writing and translation.** ఐదవ భాగము (PART-E) నందు సృజనాత్మక రచనకు సం బంధించిన సంభాషణా రచనా మరియు అనువాదానికి సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి.

## భాగం–అ (Part-A)

(అపరిచిత గద్యాంశముల విభాగం)

1. ఈ విభాగం లో ఇవ్వబడిన రెండు గద్యాంశముల లో ఒకదానిని ఎంచుకొని సరియైన జవాబులు రాయాలి. 5 X 1= 5

దీపావళి పండుగను తెలంగాణ వాసులు 'దివిలె పండుగ' అని పిలుస్తారు. 'దీపావళి' శబ్దమే 'దివిలె' గా మార్పు చెందిందని గ్రహించవచ్చు. దీపావళినాడు లక్ష్మీపూజలు సర్వత్రా జరుగుతాయి. దీపావళికి ముందురోజైన .'నరకచతుర్ధశి' నాడు ప్రభాత వేళలోనే పుణ్య స్నానాలను ఆచరించి, హారతులు (దేవతలను అర్చించిన తరువాత దేవతల ఆశీస్సుల కోసం వెలిగించిన దీపావళి మంగళ హారతులు) కుటుంబం లోని అందరూ నమస్కార పూర్వకంగా స్వీకరిస్తారు. కట్న కానుకలు సమర్పించుకుంటారు. దీపావళి మరుసటి దినమైన బలిపాడ్యమినాడు పితృదేవతలను అర్చించేందుకు దీపాలను వెలిగిస్తారు . బహిరంగ ప్రదేశాలలో పితృదేవతలకు కనబడేవిధంగా వెలిగించి, వారికి పుణ్యలోకాలకు దారులు చూపడమనే లక్ష్యంతో చేసే ఈ వేడుకను 'పెంటమీద దీపాలు' అని కూడా వ్యవహరిస్తారు.

ఆ మరుసటి రోజున యమ ద్వితీయనాడు అక్కచెల్లెళ్లు అన్నదమ్ములకు ప్రీతి భోజనాలు వండిపెట్టి, వారి నమస్సులనూ, ఆశీస్సులను గ్రహిస్తారు, అక్కలకూ, చెల్లెళ్లకూ, అన్నదమ్ములు కానుకలు సమర్పించుకొంటారు. బలి పాడ్యమి, యమ ద్వితీయలతో కార్తీకమాసం ప్రారంభమౌతుంది. ఈ మాసంలో తులసీవ్రతం శుద్ధ ద్వాదశినాడు అంతటా విశేషంగా జరుగుతుంది. మహిళలు ప్రధానంగా ఆచరించే ఈ వ్రతం స్త్రీల సౌభాగ్య సంపదలనూ, సంతాన రక్షణనూ కోరేవిగా భావిస్తారు. తలసీ, దామోదరుల వివాహం జరపడం ద్వారా ఈ పండుగకు కల్యాణ శోభ అలరారుతుంది. దీనినే క్షీరాబ్ధి ద్వాదశి, చిలుకు ద్వాదశిగా కూడా జరుపుకొంటారు. క్షీరాబ్ధిలో దేవదానవులు అమృత మథనం చేసిన సందర్భాన్ని గుర్తు చేసే ఈ పండుగ లక్ష్మీకళతో విరాజిల్లుతుంది.

ప్రశ్నలు:-

I. దివిలె పండగ యే ప్రాంతలో జరుపబడుతుంది?

A. తెలంగాణ B. ఆంధ్ర
C.రెండూనూ D.పైవి యేవీ కావు

II. బలి పాఢ్యమి నాడు ఎవరిని ఆర్చిస్తారు?

A. దేవతలను B. ఋషులను
C. పిత్రు దేవతలను D. రాక్షసులను

III. దీపావళి నాడు ఎవరిని పూజిస్తారు?

A. సరస్వతి B. వినాయకుడు

C. లక్ష్మి　　　　D. పైవేవీ కాదు

IV. తులసీ వ్రతం ఎపుడు జరుగుతుంది?

A. యమ ద్వితీయ నాడు　　　　B. దీపావళి నాడు

C. శుద్ధ ద్వాదశి నాడు　　　　D. పై వన్నియూ సరియైనవి

V. దేవ దానవులు ఏమి చేశారు?

A. పూజలు　　　　B. కానుకలు సమర్పించారు

C. అమృత మదనం చేశారు　　　　D. యేవియూ కాదు

లేదా

తెలుగు పంచకావ్యాలలో ఆముక్త మాల్యద ఒకటి. దీనికి విష్ణు చిత్తీయము అనిపేరు. ఈ కావ్యాన్ని రాయలు రచించలేదని పెద్దన గారు రచించారని వాదోపవాదాలు కలవు. విమర్శకులు రాయలే రచించారని నిర్ణయించారు. ఇది ఏడు ఆశ్వాసాల ప్రబంధము. వైష్ణవ మత ప్రచారకులైన పన్నిద్ధరాళ్వారులలో విష్ణు చిత్తుడు ఒకడు. విష్ణు భక్తిని ప్రబోధించే ఈ గ్రంథాన్నిశ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితము ఇచ్చాడు. ఈ ప్రబంధములో గోదా రంగనాథ కల్యాణము, ఖాండిక్యకేశిధ్వజోపాఖ్యానము, యామునాచార్య చరిత్ర, మాలదాసరి కథ అనే ఉపాఖ్యానాలు ఉన్నాయి. ఆముక్త అనగా ధరించి విడిచిన, మాల్య=పూలదండను, ద=ఇచ్చునది. గోదాదేవి తన తండ్రి కట్టిన పూలమాలను తాను ధరించి తరువాత దేవునికి సమర్పించేది. కాబట్టి దీనికి ఆముక్తమాల్యద అని పేరు వచ్చినది.

ప్రశ్నలు:-

VI. ఆముక్త మాల్యదకు మరొక పేరు యేమిటి?

A) విష్ణు చిత్తీయము　　　　B) మాల దాసరి కథ

C) యాముచా చార్య చరిత్ర　　　　D) అన్నీ సరి అయినవి

VII. “ద” అను శబ్దము పై గద్యాంశములో యే అర్ధముతో నున్నది?

A) ఇచ్చునది　　　　B) తెచ్చునది

C) వచ్చునది　　　　D) అన్నీ సరి అయినవి

VIII. ఆముక్త మాల్యద ఎవరు రచించారు?

A) పెద్దన　　　　B) తెనాలి రామకృష్ణ

C) శ్రీ కృష్ణ దేవరాయలు　　　　D) అన్నీ తప్పు

IX. ఆముక్తమాల్యద యే సాహిత్య ప్రక్రియ?

A) శతకం B) ప్రబంధం
C) పురాణం D) అన్నీ సరి అయినవి

X. వైష్ణవ మత ప్రచారకులు ఎందరు?
A) 10 B) 12 C) 16 D) 8

<u>(పరిచిత పద్య, గద్యాంశ విభాగము)</u>

2. **a)** <u>ఇందులోముందుగా పద్య భాగంనుండి పద్యాంశము ఉంటుంది. పద్యమును చదివి సరియైన సమాధనములను రాయాలి</u>. 5X1=5

కోకిలా !ఓ కోకిలా
నీకు ఇల్లు లేదు, వాకిలి లేదు:
బరువు బాధ్యతలసలే లేవు
నాలాగా బస్సు కోసం
-ఎదిరి చూడాల్సినపని అంతకంటే లేదు
'ఆకులలములు' మేసుకొంటూ,
హాయిగా ఆడుకుంటూ పాడుకుంటూ,
ఆకాశంలో విహరించేరాగాల దొరసానివై
'చార్ మీనార్" కొమ్మ మీద వాలుతావు
"నౌబత్ పహాడ్" రొమ్ము మీద కాలూనుతావు
మత విద్వేషాలు చిందేచోట
సరిగమల రాగరక్తిమలారా బోస్తావు

<u>ప్రశ్నలు:</u>

I. కోకిల దేనికోసం ఎదురు చూడదు?
A. బస్సు B. చార్ మీనార్
C. నౌబత్ పహాడ్ D. అన్నీ తప్పు

II. కోకిల దేని పై వాలుతుంది?
A. బస్సు B. చార్ మీనార్
C. నౌబత్ పహాడ్ D. అన్నీ తప్పు

III. ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?
A. కవి పాఠకునితో B. కవి కోకిలతో
C. కవి మరొక కవితో D. కవి తన ఊహాలతో

IV. కోకిల దేనిపై కాలూనుతుంది?

A.బస్సు　　B. చార్ మీనార్
C. నౌబత్ పహాడ్　　D. అన్నీ తప్పు

V. ఈ పద్యం యొక్క పాఠ్యాంశం రచించిన కవి ఎవరు?
A. తిక్కన　　B. మోతుకూరి
C. సిద్ధప్ప　　D. కనపర్తి రామచంద్రాచార్యులు

**b)**. <u>ఈ క్రింది పరిచిత గద్యము చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి</u>. 5 X 1=5

సుందర హృదయాలే సృజనాత్మకతా నిలయాలు. సృజనాత్మకత సుందర హృదయాల నుండి ప్రభవిస్తుంది. అది దేశంలో ఎక్కడినుండైనా, ఏ మూలనుండైనా తలెత్త గలదు. అది ఒక జాలరి ఓడ నుండి, లేదా రైతు గుడిసె నుండి, లేదా గొల్ల పల్లె నుండి, లేదా పశువుల కొట్టం నుండి, లేదా తరగతి గదుల నుండి, లేబరేటరీల నుండి, పారిశ్రామిక వాడల నుండి, లేదా పరిశోధనా నిలయాల నుండి ప్రారంభం కాగలదు.
సృజనాత్మకతకు చాలా పార్శ్వాలున్నాయి. అవి నూతన ఆవిష్కరణలు కావచ్చు. నవీన ప్రయోగాలు కావచ్చు. లేదా ఉన్న వాటినే కొత్తగా తెలుసుకోవడం కావచ్చు. ఉన్నత భావాలను తిరిగి అనువర్తింపచేయటంద్వారా గానీ, జతపరచడం ద్వారా గానీ, లేదా మార్చడం ద్వారా గానీ కొత్త విషయాలు కనుక్కోగలిగే సామర్థ్యం, సంభావించగలిగే సామర్థ్యాలను మనం సృజనాత్మకత అంటున్నాం. సృజనాత్మకత ఒక వైఖరి. అది కొత్తదనాన్ని, మార్పునీ అంగీకరించగలగడం. భావాలతోనూ, సంభావ్యతలతోనూ క్రీడించగలిగే మనఃస్థితి. జీవన దృక్పథంలో సారళ్యం, మంగళ ప్రదమైన ప్రతిదాన్నీ ఆనందిస్తూనే దాన్ని మరింత మంగళ తరం చేయగలిగే అవకాశాలకోసం వెతుకులాడటం. సృజనాత్మకత అంటే కష్టించి పనిచేయటం. మన భావాల్నీ, మనకు లభ్యమవుతున్న పరిష్కారాల్నీ క్రమేపీ మార్చుకుంటూ, మరింత పదును పెట్టుకుంటూ నెమ్మదిగా పురోగమించగలగటం. సృజనాత్మకత ముఖ్యలక్షణం ఇది దేన్నైనా అందరూ చూస్తున్నట్లే చూడటం. కాని ఆ చూస్తున్నదాని గురించి తక్కినవారికంటే భిన్నంగా ఆలోచించటం. మానవుడి మేధ అతడికి మాత్రమే లభించిన అద్వితీయ బహుమానం. మన జీవితం ఎటువంటి ఒడిదుడుకులకైనా లోనుకానివ్వండి, ఆలోచించడం మన అత్యంత విలువైన ఆస్తి అని మనం గుర్తించాలి. ఆలోచించడమే ప్రగతి. ఆలోచించ లేకపోవటం వ్యక్తుల్ని సంస్థల్నీ దేశాన్ని తొలచి వేస్తుంది. ఆలోచించడం కార్యాలకు దారితీస్తుంది. క్రియాశీలం కాని ఆలోచన నిష్ప్రయోజనం, నిరర్థకం. కార్యశీల విజ్ఞానం సౌభాగ్యాన్ని కొనితెస్తుంది.

<u>ప్రశ్నలు:</u>

I. సుందర హృదయాల నుండి యేమి ప్రభవిస్తుంది?
A. అభ్యసనం　　B. సృజనాత్మకత
C. ఆలోచన　　D.యేవియూ కాదు

II. సృజనాత్మకత అనేది -

A. కొత్త దానాన్ని అంగీకరించడం B. కొత్తదనాన్ని అంగీకరించకపోవడం

C. పైవన్నియు D. పైవేవియూ కాదు.

III. మన అత్యంత విలువైన ఆస్తి యేది?

A. కొత్తదనాన్ని అంగీకరించడం B. కొత్తదనాన్ని అంగీకరించకపోవడం

C. ఆలోచించడం D. పైవన్ని యూ సరియైనవి

IV. యేది సౌభాగ్యం కొని తెస్తుంది?

A. క్రియాశీలం కాని ఆలోచన B. కార్యశీల విజ్ఞానం

C. ఆలోచించడం D. పైవన్ని యూ సరియైనవి

V. ఈ గద్యం యే పాఠ్య భాగం లోనిది?

A. మిత్రలాభం B. తెలంగాణ సాహితీ వికాసం

C. గోల్కొండ మధుర స్మృతులు D. సృజన శీలత

## <u>భాగం–ఆ PART–B</u>

<u>(వ్యాకరణ విభాగం)</u>

3. **a) అలంకారం** 5X1=5

ఈ క్రింది అలంకార సంబంధిత ప్రశ్నలు చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి. ఇందులో మొత్తం <u>ఏడు ప్రశ్నలు</u> ఉంటాయి. <u>అయిదు ప్రశ్నలకు</u> జవాబులు రాయాలి.

I. ఆమె ముఖం చంద్ర బింబం వలె ఉన్నది – అన్న వాక్యం నందు గల అలంకారం యేది?

A. ఉపమ B. శ్లేష

C. అతిశయోక్తి D. అర్థాంతరన్యాస

II. ఆ నగరమందలి మేడలు ఆకాశం అంటుచున్నవి –ఈ వాక్యంలో గల అలంకారం యేది?

A. ఉపమ B. శ్లేష

C. అతిశయోక్తి D. అర్థాంతరన్యాస

III. సమాన ధర్మం అనగానేమి?

A. వర్ణించదలచిన విషయము
B. పోల్చడానికి ఎంచుకున్న విషయము
C. ఉపమేయములోను, ఉపమానములోను సమానముగా ఉన్న లక్షణము లేక ధర్మము
D. ఉపమానమునకు ఉపమేయమునకు ఉన్న పోలికను తెలుపుతూ అన్వయము కుదిర్చే పదము.

IV. ఉపమానం అనగానేమి
A. వర్ణించదలచిన విషయము
B. పోల్చడానికి ఎంచుకున్న విషయము
C. ఉపమేయములోను, ఉపమానములోను సమానముగా ఉన్న లక్షణము లేక ధర్మము
D. ఉపమానకు ఉపమేయమునకు ఉన్న పోలికను తెలుపుతూ అన్వయము కుదిర్చే పదము

V. గోరంతలు కొండంతలుగా చేసి చెప్పు అలంకారం ఏది
A. ఉపమ B. శ్లేష
C. అతిశయోక్తి D. అర్థాంతరన్యాస

VI. "హనుమంతుడు సముద్రమును లాంఘించెను. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా!" - ఈ వాక్యం నందు విశేషం తెలుపండి.
A. హనుమంతుడు సముద్రమును లాంఘించెను
B. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా
C. రెండు వాక్యమలలో విశేషం ఉంది
D. రెండు వాక్యములలో విశేషము లేదు

VII. శ్లేషాలంకార లక్షణం తెలపండి.
A. అనేక అర్థాలకు ఆశ్రయ మైంది శ్లేషాలంకారం.
B. ధర్మ సమయాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం శ్లేష
C. ఉపమానోపమేయాలకు సాదృష్యం చెప్పడం శ్లేష
D. అన్నీ సరి అయినవి

**b) <u>ఛందస్సు</u>**: ఈ క్రింది ఛందస్సు సంబంధిత ప్రశ్నలు చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి. 5X1=5
ఇందులో <u>మొత్తం ఏడు ప్రశ్నలు</u> ఉంటాయి. <u>అయిదు ప్రశ్నలకు</u> జవాబులు రాయాలి.

<u>నానా దేశ నివాసులైన జనులానందంబు సంధిల్ల సు</u>

I. పై పద్యము నందు గణములేవి?

A. మ స జ స త త గ　　B. న జ భ జ జ ర

C. స భ ర న మ య వ　　D. భ ర న భ భ ర వ

II. పై పద్యము యే ఛందస్సుకు చెందినది.

A. మత్తేభం　B. శార్దూలం　C. చంపక మాల　D. ఉత్పల మాల

III. పై పద్య పాదము నందు యతి ఎన్నవ అక్షరం?

A. 14　B. 12　C. 11　D. 13

IV. సీస పద్యం లో ప్రతి పాదం లో ఎన్ని గణాలు ఉంటాయి?

A. 4　B. 5　C. 6　D. 8

V. ఇన గణత్రయంబు ఇంద్రద్వయంబు హంస పంచకంబు-----ఇది యే పద్య లక్షణము.

A. ఆటవెలది　B. శార్దూలం　C. చంపక మాల　D. ఉత్పల మాల

VI. తేటగీతిలో గణాలు తెలుపండి.

A. ప్రతి పాదంలో గా భజ సనల అను గణములు ఉంటాయి

B. ప్రతి పాదానికి ఒక సూర్య గణం, రెండు ఇంద్ర గణాలు. రెండు సూర్య గణాలు

C. ప్రతి పాదంలో న జ భ జ జ జ ర అను గణములు ఉంటాయి.

D. అన్ని సమాధానములు సరి అయినవి.

VII. తేటగీతిలో ప్రాస ఎన్నవ అక్షరం.

A. 10　　B. 12.

C. ప్రాస ఉండదు　　D. అన్ని సరి అయినవి

## భాగం ఇ – PART C

(ప్రధాన వాచకం)

4. **A. పద్య భాగం**

**a).** కింద ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి. 01 X 6= 06

సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ

బారముఁ బొందలేక చెడఁ బాఱినదైన యవస్థ దక్షు లే

వ్వార లుపేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని

స్తారక మయ్యు సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడున్.

**లేదా**

వీరును వారుఁ బండితులు విక్రమవంతులు, బాహుగర్వదు
`ర్వారులు; పూని రిత్త బవరంబున నాఱడి జావఁబోవ నె
ట్లూరక యుండవచ్చుఁ? గడు నొప్పెడు మేనులు వాఁడి కైదువుల్
గూరఁగ నాటినం బుడమిఁ గూలుట కక్కట !యోర్వవచ్చునే?

**b)** ఈ క్రిందఇవ్వబడిన రెండు ప్రశ్నలలో <u>ఒక దానికి</u> వంద పదాలలో సరియైన జవాబును రాయండి. 1 X 5= 05

I. భగీరథ ప్రయత్నం పాఠ్య సారాంశం రాయండి.

II. గంగా ప్రవాహం ఎలా కొనసాగిందో తెలుపండి.

**c)** కింద ఇవ్వబడిన అయిదుప్రశ్నల నుండి <u>మూడింటికి</u> ఒకే వాక్యంలో సమాధానమును రాయండి. 3 X 1=3

I. కనపర్తి రాసిన కోకిలకవిత ఈ ఏ కావ్యం లోనిది?

II. కనపర్తికి ఉన్న బిరుదు ఏమిటి?

III. కోకిల ఎలాంటి ఉత్తేజాన్ని ఇస్తుంది?

IV. కోకిలను ఎవరు తరిమి కొడుతారు?

V. కోకిలకి వేదిక ఏది?

B. **గద్య భాగం**

**a)** కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నల నుండి <u>రెండింటికి</u> వంద పదాలలో సమాధానములను రాయండి. 5 X 2=10

I. ముసలి గద్ధ, మార్జాల వృత్తాంతం రాయండి.

II. కాకి మృగాన్ని కాపాడిన విధము తెలుపండి?

III. తెలంగాణ ప్రాంతం లో భాషాభివృద్ధి వెనుక బడడానికి కారణాలు ఏమిటి?

IV. కొమర్రాజు లక్ష్మణ రావు సాహిత్య సేవను తెలుపండి.

**b)** కింద ఇవ్వబడిన నాలుగు ప్రశ్నలనుండి మూడు ప్రశ్నలకు వాక్యంలో సమాధానమును రాయండి. 3 X 1=3

I. భారత దేశపు 'మిస్సైల్ మేన్' అని ఎవరికి పేరు?

II. ఏ. పి. జె అబ్దుల్ కలామ్ పూర్తి పేరు ఏమిటి?

III. 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తక రచయిత ఎవరు?

IV. లార్డ్ కెల్విన్ యే సంస్థ అధ్యక్షుడు ?

**C. ఉపవాచకం – యాత్రా రచన -** కింద ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒక దానికి నూటా ఇరవై పదాలలో సమాధానమును రాయండి. 1X 6=6

I. రచయిత యొక్క విదేశీ యానాం యొక్క తొలి ప్రయత్నం ఎట్టిది?

II. రచయిత డబ్బు సమస్య ఎలా తీరింది?

## భాగం ఈ – PART-D

### సాహిత్య చరిత్ర

5. కింద ఇవ్వబడిననాలుగు ప్రశ్నలనుండి రెండింటికి నూరు పదాలలో సమాధానమును రాయండి. 2X 5=10

I. అల్లసాని పెద్దన అల్లిక జిగిబిగి వివరించండి.

II. ధూర్జటి రచనలు పేర్కొని, శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్య విశేషాలు తెలుపండి.

III. శ్రీశ్రీ మాహా ప్రస్థానం ను పరిచయం చేయండి.

IV. దాశరధి నిజాం రాజును ఎదుర్కొనిన విధం తెలుపండి.

## భాగం ఉ – PART-E

### సృజనాత్మక రచన

6. **A. యేదేని ఒక దానికి సంభాషణ రాయండి**. 01X 6= 06

I. కింద పేర్కొన్న పదాల ఆధారము చేసుకొని తన సైకిల్ పోయిందని ఒక సామాన్యుడు పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ తో జరిపిన సంభాషణ రాయండి.
(సామాన్యుడు - సినిమాహాలు – ఫస్ట్ షో –సైకిల్ పోవుట – సర్కిల్ ఇన్స్పెక్టర్ – అభ్యర్దన – దరఖాస్తు ఫారము)

లేదా

II. కింద పేర్కొన్న పదాల ఆధారంగా విద్యార్ధి, ప్రిన్సిపాల్ మధ్య సంభాషణ రాయండి.
( మైగ్రేషన్ సర్టిఫికెట్ – బోనఫైడ్ – ఇతర విద్యాలయం లో చేరుట )

**B. అనువదించండి.** 01X 6= 06

A sparrow is a small bird which is found throughout the world. There are many different species of sparrows. Sparrows are only about four to six inches in length. Many people appreciate their beautiful song. Sparrows prefer to build their nests in low places-usually on the ground, clumps of grass, low trees and low bushes. In cities they build their nests in building nooks or holes. They rarely build their nests in high places. They build their nests out of twigs, grasses and plant fibres. Their nests are usually small and well-built structures.

Female sparrows lay four to six eggs at a time. The eggs are white with reddish brown spots. They hatch between eleven to fourteen days. Both the male and female parents care for the young. Insects are fed to the young after hatching. The large feet of the sparrows are used for scratching seeds. Adult sparrows mainly eat seeds. Sparrows can be found almost everywhere, where there are humans. Many people throughout the world enjoy these delightful birds.

*****